క్లుప్తంగా

రామాలయ నిర్మాణ పనుల పరిశీలన



సమరసతాసేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రచారాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

నరసాపురం రూరల్: మండలంలోని బియ్యపుతిప్ప గ్రామంలో నిర్మాలయంలో ఉన్న రామాలయ నిర్మాణ పనులను గోదావరి జోన్ కన్వీనర్ చింతాకుల గోపాల కృష్ణ శనివారం పరిశీలించారు. సమరసతాసేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న 14వ విడత ఇంటింటి ధర్మప్రచారంలో ఆయన పాల్గొన్నారు. బియ్యపుతిప్ప, ధర్బరేవు గ్రామాల్లోని 275 ఇళ్లకు ధర్మ ప్రచారం చేసి కరపత్రాలను, డోర్ స్టిక్కర్లను అందించారు. కార్యక్రమంలో కొపనాతి రుష్యేంద్ర రావు, గోవర్ధన్, బాలదారి నాగశ్రీ, దేశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నరసాపురంలో జైల్ అదాలత్



జైల్ అదాలత్‌ను నిర్వహించి భోజనాన్ని పరిశీలిస్తున్న న్యాయమూర్తి శ్రీనివాస్

నరసాపురం రూరల్: మండల న్యాయసేవాసంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక సబ్‌జైల్‌ను ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె శ్రీనివాస్ సందర్శించి జైల్ అదాలత్‌ను నిర్వహించారు. జైల్లో ఉన్న ముద్దాయిలను వారి కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. న్యాయవాదిని నియమించుకునే స్తోమత లేని ముద్దాయిలకు మండల న్యాయసేవా సంస్థ ద్వారా ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేస్తుందని చెప్పారు. ముద్దాయిలకు వడ్డిస్తున్న భోజన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో న్యాయవాది శిరీష, పారా లీగల్ వలంటీర్ డి.వరలక్ష్మి, జైల్ సూపరింటెండెంట్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ మానస పుత్రిక వలంటీరు వ్యవస్థ



సుంకర సీతారామ్

పెనుగొండ: వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకు వచ్చిన గొప్ప వ్యవస్థ వలంటీరు వ్యవస్థ అని, సీఎం జగన్ మానస పుత్రిక వ్యవస్థలని ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడుసుంకర సీతారామ్ కొనియాడారు. కొడమంచిలిలో విలేకర్లతో మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులు వలంటీర్లని, దేశంలోనే గొప్ప వ్యవస్థ అన్నారు. గతంలో జన్మభూమి కమిటీల పేరుతో దోపిడి జన్మభూమి కమిటీలకు, వలంటీర్లకు మధ్య తేడాను ప్రజలు గమనిస్తున్నారన్నారు. వలంటీర్లు సీఎం జగన్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని, అదే విధంగా మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అందిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రజలకు తెలియజెప్పాలని కోరారు.

పేదలకు చంద్రబాబు క్షమాపణ చెప్పాలి



ఉచ్చుల స్టాలిన్‌బాబు

యలమంచిలి: రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్ల స్థలాలు అందుకున్న 32 లక్షల మంది పేద ప్రజలకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు భేషరతుగా క్షమాపణ చెప్పాలని వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉచ్చుల స్టాలిన్‌బాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. జగనన్న కాలనీల్లో పేదలకు ఇచ్చిన ఇంటి స్థలాలను చంద్రబాబు సమాధులతో పోల్చడం సహేతుకం కాదని మండిపడ్డారు. 14 ఏళ్ల ముఖ్యమంత్రినని బీరాలు పలికే చంద్రబాబు తన పాలనలో ఒక్క పేదవానికి కూడా ఇంటి స్థలం ఇచ్చిన దాఖలాలు లేవని పేర్కొన్నారు. కానీ జగనన్న ముఖ్యమంత్రి అయిన తరువాత 32 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వడాన్ని జీర్ణించుకోలేని చంద్రబాబు అర్థం పర్థం లేని విమర్శలు చేయడం తగదని వివరించారు. గజం భూమి కూడా పేద ప్రజలకు ఇవ్వని చంద్రబాబుకు సెంటు స్థలం విలువ తెలియదని ఎద్దేవా చేశారు. కానీ గజం స్థలం లేని పేదవారికి సెంటు భూమి విలువ మాత్రం బాగా తెలుస్తుందని, చంద్రబాబు ఈ విషయాన్ని గమనించాలని స్టాలిన్‌బాబు కోరారు.

మహిళా సాధికారతకు కృషి

పాలకొల్లు అర్బన్: మహిళా సాధికారత కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనేక కొత్త పథకాలను ప్రవేశపెట్టి వారి సంక్షేమం కోసం కృషి చేస్తోందని ఆ బ్యాంక్ మేనేజర్ కె రాజశేఖర్ నాయక్ అన్నారు. పాలకొల్లు బ్రాంచ్‌లో శనివారం స్వయం సహాయక సంఘాల మహిళలకు, సీఆర్‌పీలకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా యూబీఐ ప్రవేశపెట్టిన కొత్త పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఉద్యోగులు, సీఆర్‌పీలు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

వలంటీర్లు సంక్షేమ వారధులు

చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు



వలంటీర్లను సత్కరిస్తున్న చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం రూరల్: ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వలంటీర్లు వారధులుగా పని చేస్తున్నారని ప్రభుత్వ చీఫ్‌విప్, స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శనివారం స్థానిక అల్లూరి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన «వలంటీర్లకు వందనం» కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. కరోనా కష్టకాలంలో రాష్ట్రంలోని వలంటీర్లు అందించిన సేవలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. అవినీతి నిర్మూలనకు సీఎం జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. దీనిలోభాగంగా గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టి ప్రజలకు పరిపాలనను అందుబాటులోకి తెచ్చారన్నారు. లక్షలాది మందికి సచివాలయ ఉద్యోగులు శాశ్వత ఉద్యోగం కల్పించగా, సేవల చేయాలనే తపన ఉన్నవారిని గుర్తించి వల్లంటీర్లగా అవకాశం కల్పించారన్నారు. అంతేకాకుండా వలంటీర్ల సేవలను గుర్తించి వారిని ప్రోత్సహించాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రతీఏటా వలంటీర్లకు వందనం కార్యక్రమం పేరిట ప్రతిభ కనబర్చిన వలంటీర్లకు ప్రోత్సాహకాలను అందిస్తుందన్నారు. పింఛన్ల పంపిణీలో వలంటీర్ల సేవలు మరువలేనివన్నారు. ప్రతిపక్షాలు వలంటీర్ల వ్యవస్థను చిన్నచూపుచూస్తూ వారిపై విమర్శలు చేస్తున్నాయన్నారు. వారి దుష్ప్రచారాన్ని నమ్మవద్దన్నారు. సీఎం జగన్ భవిష్యత్ రోజుల్లో వలంటీర్లకు మరింత సముచిత గౌరవం కల్పిస్తారని ప్రసాదరాజు అన్నారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలనేకాక ఇంకా అనేక సంక్షేమ కార్యక్రమాలను ఈ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పలాలు అందాలన్నదే సీఎం జగన్ ఆలోచన అన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏ పథకాన్ని ప్రవేశపెట్టినా పేదకుటుంబాలను దృష్టిలో ఉంచుకునే వాటిని అమలు చేస్తుందన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో సంక్షేమ ఫలాలు పొందాలంటే జన్మభూమి కమిటీ సభ్యులు, అధికారులు చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. అయినప్పటికీ వారి అనుకూలురకే ఈ పథకాలు దక్కేవన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాలనుండీ, ప్రాంతాల నుండీ పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు ఆంధ్ర రాష్ట్రం వచ్చి సచివాయం, వలంటీర్ల వ్యవస్థలపై అధ్యయనం చేసి ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారన్నారు. అర్హతే ప్రామాణికంగా ప్రతీ కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించాలన్నదే ఈ ప్రభుత్వ ఉద్దేశమన్నారు.

ఉత్తమ వలంటీర్లు వీఏ

కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన మండలంలోని వేముదీవి పడమర గ్రామానికి చెందిన జొన్నల సుబ్రహ్మణ్యేశ్వరరావుకు సేవా వజ్ర అవార్డుతో పాటు రూ.30 వేల నగదు పురస్కారం, మండలానికి చెందిన వలంటీర్లు యాల్ల నాగేంద్రబాబు (రాజుగారితోట), బొడ్డు ప్రసాద్ (వేములదీవి వెస్ట్), మల్లాడి దేవి (దర్బరేవు), బొక్కా సురేష్ (సారవ), ఒడుగు దివ్య (పెదమైనవానిలంక) లకు సేవారత్న పురస్కారంతోపాటు రూ.20 వేల నగదు పురస్కారాను, వీరితో పాటు మండలానికి చెందిన మరో 394 మంది వలంటీర్లకు సేవా మిత్ర అవార్డుతో పాటు రూ.10 వేల నగదు పురస్కారాను అందజేసి ఘనంగా సన్మానించారు.

కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్పీటీసీ సభ్యుడు రాధాకృష్ణ, ఎంపీడీవో ఎన్వీ శివప్రసాద్‌యాదవ్, పార్టీ నాయకులు దొంగ మురళీకృష్ణ, పోలిశెట్టి గోపీనాద్, తిరుమాని నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సికిలే స్కూల్ తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



సికిలే స్కూల్లో రికార్డులను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్, డీఈఓ

నరసాపురం రూరల్: పట్టణ పరిధిలోని జె.సికిలే ప్రైవేటు పాఠశాలను శనివారం సబ్ కలెక్టర్ ఎం సూర్యతేజ డీఈఓ వెంకటరమణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్కూల్ రికార్డులు, బుక్స్ గోడౌన్‌ను వారు నిశితంగా పరిశీలించా రు. ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలలు వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

పేకాట శిబిరంపై దాడి

భీమవరం అర్బన్: భీమవరం రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం ఎస్సై మోహన్‌రావు తన సిబ్బందితో యనమదుర్రు గ్రామంలో పేకాట శిబిరంపై దాడి చేసి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.10,700 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి



కొత్తోటలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారిణి విజయలక్ష్మి

మొగల్తూరు: ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారిణి విజయలక్ష్మి సూచించారు. హౌసింగ్ డే సందర్భంగా శనివారం మండలంలోని కొత్తోట గ్రామంలోని సచివాలయంలో లబ్ధిదారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈగ్రామంలో 12 మంది లబ్ధిదారులకు పట్టాలు అందిస్తే ఇంత వరుకు ఇద్దరు మాత్రమే ఇళ్ల నిర్మాణాలకు ముందుకు రావడం ఏంటి? అని ప్రశ్నించారు. జగనన్న లేఅవుట్‌లలో సౌకర్యాలు కల్పిస్తున్నామని, తక్కువ ధరకే ఐరన్, సిమెంట్, ఇసుక అందిస్తున్నామని అంతే కాక స్త్రీనిధి రుణాలను మంజూరు చేయిస్తున్నామన్నారు. లబ్ధిదారులకు ఇళ్లు నిర్మించుకునే ఉద్దేశం లేకపోతే పట్టాలు తిరిగి ఇచ్చేస్తే అర్హులైన మరోకరికి ఇస్తామని హెచ్చరించారు. లబ్ధిదారులంతా మరో వారం రోజుల్లో ఇళ్లనిర్మాణాలు చేపట్టాలని, హౌసింగ్ అధికారులు, సచివాలయ అధికారులు లబ్ధిదారులకు అవగాహన కల్పించి వెంటనే ఇళ్ల నిర్మాణం చేపట్టేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో సర్పంచ్ పడవల సత్యనారాయణ, ఎంపీడీఓ ఆర్సీ ఆనంద్ కుమార్, ఏపీఓ వై.శ్రీనివాస్, హౌసింగ్ ఏఈ ఫణీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆచంట అభివృద్ధికి శ్రీరంగనాథరాజు సహకారం



ఆచంట పంచాయతీ సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ కోట సరోజినీ

పెనుగొండ: ఆచంట అభివృద్ధికి మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు అందిస్తున్న సహకారం మరువలేనిదని సర్పంచ్ కోట సరోజినీ వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం నిర్వహించిన పంచాయతీ సాధరణ సమావేశంలో పలు అభివృద్ధి తీర్మానాలు ఆమోదించారు. మృత్యుంజయ కాలనీలోని రెల్లి కులస్తులకు కమ్యూనిటీ భవన నిర్మాణానికి మూడు సెంట్లు స్థలాన్ని, వెన్నపు వారి పాలెంలో మాల కులస్తులకు మూడు సెంట్లు, ఎస్‌డబ్ల్యూఏ సీపీకి మూడు సెంట్లు, ఏఎంసీయూ ప్రాజెక్టుకు వంకతాళ్ల చెరువు, మానేవారి పాలెం, కోనపోతుగుంట, కసరత్తు గుంట, దొడ్డివారి పాలెంల్లో స్థలాలు కేటాయిస్తూ తీర్మానాలు ఆమోదించారు. పంచాయతీ పరిధిలో పాడుబడిన బావుల పూడిక చేయాలని తీర్మానం చేశారు. మండల పరిషత్ నిధులతో చేసే అభివృద్ధి పనులకు తీర్మానాలు ఆమోదించారు. సమావేశంలో ఉప సర్పంచ్ అడ్డాల పెద్దిరాజు, పంచాయతీ సభ్యులు, కార్యదర్శి జీవీఎల్ నరసింహరావు పాల్గొన్నారు.

తేనెటీగల వల్ల ఎన్నో ప్రయోజనాలు



భీమవరం గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు

సాక్షి, భీమవరం: పట్టణంలోని డాక్టర్ వైఎస్సార్ ప్రథమ శ్రేణి శాఖాగ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో శనివారం తేనెటీగల వల్ల మానవాళికి కలిగే ప్రయోజనాలు । అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యవరణవేత్త మట్లపూడి సత్యనారాయణ మాట్లాడుతూ తేనెటీగ ఎంతో విలువైన ఔషధ సహితమైన ఆహారాన్ని మానవాళికి ఉత్పత్తి చేస్తుందన్నారు. తేనెటీగలు సహజమైన ప్రవృత్తి ద్వారా వ్యవసాయ క్షేత్రాలలో రకరకాల పంటలు, తోటల్లో పరాగ సంపర్కం ద్వారా సకాలంలో ఫలదీకరణ చర్యలను విజయవంతం చేయడానికి పంటల దిగుబడికి ప్రధాన కారణమవుతున్నాయన్నారు. జీవావరణ చక్రంలో కీటకాల ఆవశ్యకత గురుంచి ప్రజలకు అవగాహన కలుగజేస్తూ వాటి నష్ట నివారణ చర్యలు తీసుకోవల్సిన బాధ్యత అందరిపై ఉందని సత్యనారాయణ అన్నారు. అనంతరం విద్యార్థులకు పుస్తక పఠనం, పుస్తక సమీక్ష, కథలు, యోగా వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చదువరుల సంఘం అధ్యక్షుడు అరసవల్లి సుబ్రహ్మణ్యం, గ్రంథాలయాధికారి ఎస్.వెంకటేశ్వరరావు, చెరుకువాడ రంగసాయి, కలిగొట్ల గోపాలశర్మ, డి.రామనాగేశ్వరరావు, కె.లక్ష్మి పాల్గొన్నారు.

ఆర్ఆర్ఆర్ సెంటర్ ప్రారంభం



ఆర్ఆర్ఆర్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

భీమవరం(ప్రకాశం చౌక్): పట్టణంలోని పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా భీమవరం పురపాలక సంఘం పరిధిలో «మేరి లైఫ్, మేరి స్వచ్ఛ్ షెహర్ కార్యక్రమంలో భాగంగా రెడ్యూస్, రియూజ్, రీసైకిల్(ఆర్ఆర్ఆర్)సెంటర్ ను అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ బి.జ్యోతి లక్ష్మి, మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ వేంద్ర ప్రసాద్ శనివారం బీవీరాజు పార్క్ వద్ద ఉన్న 3వ శానిటరీ డివిజన్ ఆఫీస్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ప్రజలు వచ్చే నెల 5 వరకూ ఆర్ఆర్ఆర్ సెంటర్‌లో పాత వస్తువులు, పుస్తకాలు, చెప్పులు, పాత ఆట బొమ్మలు, పాత దుస్తులు,ప్లాస్టిక్ వస్తువులు మొదలైన నిరుపయోగంగా ఉండే వస్తువులును అందజేయాలని తెలియచేశారు. వీటిని అవసరం ఉన్న ఇతరులకు అందిస్తామని తెలిపారు. పట్టణంలో మరో మూడు ప్రదేశాల్లో ఈ ఆర్ఆర్ఆర్ కేంద్రాలు త్వరలోనే ప్రారంభం కానున్నాయని ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

డీటీఎఫ్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక



కార్తీక్ దామోదర్



ప్రసన్న కుమార్

సాక్షి, భీమవరం: డెమోక్రాటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగిందని సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.శ్రీనివాసరావు శనివారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బదిలీలు, పదోన్నతులు సకాలంలో పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న భర్తీకి ఉపాధ్యాయ పోస్టులకు వెంటనే డీఎస్సీ నిర్వహించాలని కోరారు. డీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బి.కార్తీక దామోదర్, బి.ప్రసన్న కుమార్, ఉపాధ్యక్షులుగా ఆర్.యరకేశ్వరరావు, ఎం.సురేష్, కార్యదర్శులుగా టి.గోపాలకృష్ణ, వి.బాల బాలాజి, సీహెచ్ కిరణ్ ఎన్నికయ్యారని తెలిపారు. నూతన సభ్యులను ప్రముఖులు అభినందించారు.

లబ్ధిదారులందరికీ పక్కా గృహాలు

ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్



యాళ్లవానిగరువులో నవరత్నాల బ్రోచర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్

పాలకొల్లు అర్బన్: యాళ్లవానిగరువు శివారున పూరిగుడిసెల్లో నివాసం ఉంటున్న ఉప్పర్లందరికీ పక్కా గృహాలు నిర్మిస్తామని ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ హామీ ఇచ్చారు. పాలకొల్లు పట్టణంలో విలీనమైన యాళ్లవానిగరువులో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. దొడ్డిపట్ల రోడ్డు, ముచ్చర్లవారిపుంత, కొంతేరు శివారు ఉప్పర్లగూడెం ప్రాంతాల్లో పర్యటించి లబ్ధిదారులకు నవరత్నాల ప్రయోజనాలను వివరించారు. పేద, మధ్య తరగతి వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతీ ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా గడప గడపకు మన ప్రభుత్వం లో మంజూరైన రూ.20 లక్షలతో నిర్మించిన డ్రెయిన్లను ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్, జెడ్పీటీసీ సభ్యుడు నడపన గోవిందరాజుల నాయుడు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, పార్టీ మండల కన్వీనర్ ఎం.మైఖేల్‌రాజు, సచివాలయ కన్వీనర్ పార్సి వెంకటరత్నం, పార్టీ రాష్ట్ర కార్యదర్శి డీటీడీసీ బాబు, మండల కోఆప్షన్ మెంబర్ తండా ఇస్సాక్‌రాజు, వైసీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నక్కా ఇర్మియారాజు, గ్రామ పార్టీ నాయకులు నల్లి నాగరాజు, మరపట్ల ప్రవీణ్, మైలే వెంకటేశ్వరరావు, దొండపాటి జ్ఞాన్‌రాజు, నక్కా చిత్తరంజన్, పిట్టా రాజ్‌కుమార్, ఎస్ఎస్ మూర్తి, దొండపాటి విజయరాజు, ఎస్ ప్రసన్న, ఏఎంసీ మాజీ చైర్మన్ సాలా నరసయ్య పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి



వెలగలవారిపాలెం రోడ్డు నుంచి ఎత్తు ఎక్కలేక ప్రమాదాలకు గురవుతున్న లోడు వాహనాలు

పెనుమంట్ర: మండల పరిధిలోని బ్రాహ్మణచెర్వు సెంటర్‌లోని వెలగలవారిపాలెం రోడ్డులో రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఆర్అండ్‌బీ అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు. బ్రాహ్మణచెర్వు సెంటర్ నుంచి 2 కిలో మీటర్ల దూరంలో ఉన్న వెలగలవారిపాలెం గ్రామంలో అధిక శాతం వరి, ఆక్వారైతులు ఎక్కువగా ఉన్నారు. వారి ఉత్ప త్తిచేసిన ధాన్యంతో పాటు రొయ్యలు, చేపలు కూడా బయటకు రవాణా చేయాలంటే బ్రాహ్మణచెర్వు సెంటర్ నుంచే వెళ్లాలి. అయితే బ్రాహ్మణ చెర్వు సెంటర్‌లోని వెలగలవారిపాలెం రోడ్డు అప్ అండ్ డౌన్‌లో ఉండటంతో వెలగలవారిపాలెం నుంచి వెళ్లే వాహనాలు ఎత్తు ఎక్కే సమయంలో అదుపు తప్పి పక్కనే ఉన్న గోస్తనీ పంట కాలువలో పడి ప్రమాదాలకు గురవ్వుతున్నాయి. ఈ సెంటర్‌లో అనేక సార్లు ధాన్యం లోడుతో వెళ్తున్న ట్రాక్టర్లు ప్రమాదాలకు గురయ్యాయి. రోడ్డుకు ఎదురుగా సెంటర్‌లో ఆర్టీసీ బస్సులు, ఆటోలు నిలిపి ఉంచడం వల్ల లోడుతో వస్తున్న ట్రాక్టర్లు ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో అదుపు తప్పి కాలువలో పడిపోతున్నాయి. బ్రాహ్మణచెర్వు సెంటర్‌లో మార్టేరు - అత్తిలి రోడ్డులో వినాయకుని గుడి వద్ద ప్రయాణికులను దించేందుకు ఆటోలు, ఆర్టీసీ బస్సులు నిలుప కుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. సెంటర్‌లో వెలగలవారిపాలెం రోడ్డులో ఆక్రమణలు తొలగించి వెడల్పు చేయాలని రైతులు, ప్రయాణికులు కోరుతున్నారు.

ఎడ్వర్డ్ ట్యాంకు అభివృద్ధికి సహకారం

సాక్షి, భీమవరం: భీమవరం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న ఎడ్వర్డ్ ట్యాంక్ పార్కు, వాకింగ్ ట్రాక్ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ ఎస్ సాయి దుర్గాప్రసాద్, క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గుండు కిషోర్, అమ్మఖ్ లాల్‌జైన్ కలెక్టర్ పి ప్రశాంతికి వివరించారు. శనివారం కలెక్టరేట్‌లో ప్రశాంతిని కలిసి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సుమారు రూ.35 లక్షల వ్యయంతో పార్క్, వాకింగ్ ట్రాక్ సుందరీకరణ పనులు చేపడుతున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి ఎడ్వర్డ్‌ట్యాంక్ అభివృద్ధికి స్వచ్ఛందంగా రోటరీ క్లబ్ ముందుకు రావడం దానికి జూపూడి సంజయ్ వంటి వారు సహకరించడం అభినందనీయమన్నారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో రోటరీ క్లబ్ డైరెక్టర్స్ బొండా వెంకట సుబ్బారావు, షేక్ బాబాజీ సాహెబ్ తదితరులున్నారు.

ప్రశాంతంగా ప్రవేశ పరీక్షలు

సాక్షి, భీమవరం: పట్టణంలో శనివారం వివిధ ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. పట్టణంలోని నాలుగు పరీక్షా కేంద్రాల్లో గురుకుల విద్యాలయాల ప్రవేశ పరీక్షల్లో ఏపీఆర్‌జేసీ పరీక్షకు 729 మందికి 144 మంది గైరహాజరు కాగా ఏపీఆర్డీసీ పరీక్షకు 11 మందికి నూరు శాతం హాజరయ్యారు. అలాగే ఏపీఆర్ఎస్ క్యాట్‌కు 115 మందికి 69 మంది హాజరయ్యారని జిల్లా విద్యాశాఖాధికారి ఆర్.వెంకటరమణ తెలిపారు. అలాగే భీమవరం డీఎన్నార్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన లాసెట్ పరీక్షకు 130 మందికి గాను 115 మంది హాజరైనట్లు పర్యవేక్షకుడు తెలిపారు.

కాళ్లకూరులో చలివేంద్రం ప్రారంభం

కాళ్ల: మండలంలోని కాళ్లకూరు ఉన్న స్వయంభూః శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ సన్నిధిలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. వేంకటేశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి అరుణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు మాట్లాడుతూ వేసవిలో ప్రయాణికులు, వాహనదారులు, ప్రజలు, భక్తుల దాహార్తిని తీర్చేందుకు స్వామి వారి ఆలయ ప్రాంగణంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం మంచి పరిణామన్నారు.

సత్యనారాయణమ్మ మృతి తీరని లోటు

వీరవాసరం: మాజీ ఎంపీటీసీ సభ్యులు కడలి సత్యనారాయణమ్మ మృతి తీరని లోటని శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు తెలిపారు. రాయకుదురులోని ఆమె ఇంటి వద్ద కుటుంబ సభ్యులను పరామర్శించి, సత్యనారాయణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ వేంద్ర వెంకటస్వామి, భీమవరం జెడ్పీటీసీ సభ్యుడు కాండ్రేగుల నరసింహారావు, మాజీ మండల కన్వీనర్ నేతలు జ్ఞాన సుందర రాజు నాగరాజు వెంకట శ్రీనివాసరాజు, కడలి రామారావు, కడలి సత్యనారాయణ, చిక్కాల రాజు తదితరులు పాల్గొన్నారు.

చీఫ్ జస్టిస్‌కు అభినందనలు

పాలకోడేరు: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తాత్కాలిక చీఫ్ జస్టిస్ గా ఎంపికైన ఆకుల వెంకట శేష సాయిని శృంగవృక్షం ఆర్యవైశ్య సంఘం అభినందించింది. శనివారం భీమవరం లోని ఆయన నివాసంలో కలుసుకుని తెలుగు బిడ్డ ఉన్నత స్థాయిలో ఉండడం గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా ఆయనకు చిరు జ్ఞాపికను బహూకరించారు. ఆయనను కలిసిన వారిలో అత్యం సూర్యప్రకాశరావు, సోము సాయి రామకృష్ణ, గ్రంధి రాజా, సోము దుర్గాభవాని ,కూర్మా ల శ్రీనివాసరావు, సీతామహాలక్ష్మి, ఉన్నారు.